ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# తుంగతుర్తిలో భారీ వర్షాలతో పత్తి రైతుల బతుకులు కకావికలం

**ఎర్రబారిన పత్తికాయలతో దర్శన మిస్తున్న పత్తిచేలు**

**పంట నష్టాన్ని అంచనాకు కదలని యంత్రాంగం**

**తుంగతుర్తి ,నూతనకల్ మండ లాల ఏవో పోస్టులు ఖాళీ**

**తమను ఆదుకోవాలని మొరపె ట్టుకుంటున్న రైతాంగం**



**ప్రజా దీవెన, తుంగతుర్తి:** ఆరుగా లం కష్టించి పంటలు పండించి కు టుంబాలను పోషించుకునే రైతన్న ఈ ఏడాది తెల్ల బంగారంగా పిలు వబడే పత్తి పంటను నమ్ముకుని అ కాల వర్షాలతో నట్టేట మునిగా డు. పత్తి పంట ఒక ఏడాది పోయిన మ రో ఏడాది కలిసి రాకపోతుందా అ ని నమ్మకంతో సాగు చేసే రైతన్నకు ఈ ఏడాది విత్తనం వేసిన దగ్గర నుండి పత్తి చేతికొచ్చే లోపే అనేక సమస్యలు చుట్టుముట్టి పత్తి పంట చేతికి రాకపోవడంతో తలలు పట్టు కున్నారు. విత్తనం వేసేటప్పుడు సరైన వర్షాలు సకాలంలో రాక మొల కలు సరిగా రాక నానా ఇబ్బందులు పడ్డ రైతాం గానికి తీరా కురిసిన కొద్దిపాటి వర్షా లకు మొలిచిన పత్తి చేలు పూత పూసి కాయలు కాసి పత్తి చేల కా యలు పగిలే దశలో విస్తారంగా వ ర్షాలు కురియడంతో పత్తి కాయలు చేలపైనే కొన్ని మురిగిపోగా కొన్ని ప గిలిన పత్తి ఏరడానికి వర్షాలతో తడిసి ముద్దయి ఆగమాగం కా వడం రైతులను తీవ్ర నష్టాల్లోకి నెట్టిందని చెప్పవచ్చు. భారీ వర్షాలకు పత్తి చేలు పూర్తిగా ఎర్రబారిపోయాయి ఎర్రజక్క నెల లో కొంతమేర తట్టుకున్న రేగడి భూ ముల్లో మాత్రం పత్తి చేలు తుడిచిపె ట్టుకుపోయాయని చెప్పవచ్చు. ఏరి న పత్తి ఆరక పోవడంతో రంగు మా రడంతో మార్కెట్లో ధర లేకుండా పో యిందనేది రైతుల మాట. ఏరకుం డానే చేలల్లోనే వర్షార్పణమైన పత్తి ఎక్కడ చూసినా కానవస్తుంది. మురిగిన కాయలు వర్షానికి తడిసి ముద్దాయి కింద పడిపోయిన పత్తి ఎర్రబారిన పత్తి తీరు రైతుల బతు కులను మసకబారించాయని చెప్ప వచ్చు. ఆర్థికంగా బలమైన దెబ్బ ప త్తి చేల వల్ల రైతులకు తగిలింది. ఎ క్కడ చూసినా పాడైన పత్తి చేలు ద ర్శనమిస్తున్నాయి. తుంగతుర్తి మం డలం లో ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ ఏడాది కూడా పత్తిని రైతు లు విస్తారంగానే సాగు చేశారు.

ప్రధానంగా పత్తి, వరి పంటలను న మ్ముకున్న రైతాంగానికి రెండు పం టలు భారీ వర్షాలకు దెబ్బతినడం తో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పత్తి పంట కోసం ఎరువులు పురు గు మందుల దుకాణాల్లో చేసిన అ ప్పులు ఒకపక్క కుటుంబ అవసరా లు మరోపక్క రైతులను కుంగదీస్తు న్నాయి. పత్తి పంట ఏరాలంటే ఎం డలు బాగా రావాలి ఎండలు సరిగా రాకపోవడంతో పగిలిన పత్తి కా య లు సైతం వర్షంలో ఏరలేని పరిస్థి తులు దాపరించాయి. కొంతమంది కొంతమేర పత్తి ఏరిన దిగుబడి తగ్గి రంగు మారి ధర లేక ఇబ్బందుల పాలయ్యారు .పత్తి రై తులను ఎవరిని మందలించిన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభు త్వం పంటలు నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం అందిస్తామని చెబు తున్న క్షేత్రస్థాయిలో ఇప్పటివరకు పత్తి పంట నష్టాన్ని అంచనా వేయ డానికి ఇంకా యంత్రాంగం కదిలిన ట్లు కానరావడం లేదు. ముఖ్యంగా సిబ్బంది తక్కువగా ఉ ండడము లే క ఇదే సమయంలో ధాన్యం కొనుగో లు సెంటర్లు ప్రారంభం కావడంతో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు సెంటర్ల చుట్టూ తిరగాల్సి రావడం వలన పంటలు నష్టాల్ని అంచనా వేయలేక పో తు న్నారా అనే మాట వినవస్తుంది. ముఖ్యంగా తుంగతుర్తి ,నూతనకల్ మండలాలకు ఏవో లు లేకపోవడం గమనార్హం. ఇద్దరు ఏవోలు కొన్ని నె లల క్రితం సస్పెండ్ చేయడంతో వా రి స్థానంలో ఇంకా కొత్తవారు రాక పోవడంతో రెండు పోస్టులు ఖాళీ గానే ఉన్నాయి. సిబ్బంది కొరత వ లన పత్తి పంట సర్వే చేయ లేక పో తున్నారా? లేక ఇంకా ప్రభుత్వ నుం డి అనుమతి రాలేదా? అనేది తెలి యాల్సి ఉంది. కానీ రైతాంగం మా త్రం తమకు ప్రభుత్వం ఏమన్నా ఆర్థిక సహాయం అందించకపోతుం దా అనే ఆశతో రైతులు ఎదురుచూ స్తున్నారు. అధికారులు పంటల నష్టాన్ని అంచ నా వేసేది ఎప్పుడో రైతులను ఆర్థి కంగా ఆదుకునేది ఎప్పుడూ అనే మాట యావత్ రైతాంగం అంటుం ది. తమ బతుకులు బాగు చేస్తుంది అనుకునే తెల్ల బంగారం నట్టేట ముంచింది అనే మాట రైతులు అం టున్నారు. ఆర్థికంగా చితికిపోయిన తమకు ప్రభుత్వం చేయూతని అం దించాలని రైతులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉత్తమ్ దంపతులు



**ప్రజా దీవెన, కోదాడ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు నలమాధపద్మావతి రెడ్డి శనివారం హైదరాబాద్ ముఖ్యమంత్రి నివాస గృహానికి వెళ్లి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యం దీర్ఘాయుష్షు కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి మరింత కృషి చేయాలని వారు ఆకాంక్షించారు

## కార్తీక మాసవన భోజనాలు పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజా దీవెన ,కోదాడ :** కార్తీక మాస వనభోజనాలు ఆధ్యాత్మికతకు ఐక్యతకు స్నేహభావాలకు ప్రతీకలని కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని కార్తీక మాస వనభోజనాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కమ్మ సహోదరులంతా కార్తీక మాస ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు. ఎటువంటి తారతమ్యం లేకుండా నిర్వహించే ఈ వేడుకల్లో కమ్మ సహోదరులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని దోరకుంట లోని ఎర్నేని బాబు మామిడి తోటలో ఈనెల 16 ఆదివారం కార్తీక మాస వనభోజనాల సందర్భంగా ఉసిరి చెట్టు పూజలు వనభోజనాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు, నలజాల శ్రీనివాసరావు, సాదినేని అప్పారావు,ఎస్ హనుమంతరావు, కర్రీ సుబ్బారావు, మందలపు శేషు, ఉప్పుగళ్ల శ్రీను, భాగం కోటయ్య, ముత్తవరపు రామారావు, వేమూరి విద్యాసాగర్, రావెళ్ళ కృష్ణారావు, ముత్తవరపు హరిబాబు, పొందూరి రమేష్, వేమూరి విద్యాసాగర్, చిట్టిబాబు, రాంబాబు, ప్రసాద్, రామ్మోహన్ రావు, తుమ్మలపల్లి భాస్కర్, జగన్మోహన్ పాల్గొన్నారు.

## జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**శాలిగౌరారం :** ప్రజల జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని, కుటుంబాలను కాపాడుకోవాలని సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల జడ్పి స్కూల్ లో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ కోరారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా మత్తు బారినబడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నా యువతకు,ప్రజలకు సందేశాలతో అవగాహన కల్పించారు. యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని, తల్లిదండ్రులు కన్న లక్ష్యాలను నెరవేర్చాలని కోరారు. ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని,నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైక్ పట్టుకుని ఫ్లెక్సీ తో విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహించారు. మత్తు రహిత సమాజ స్థాపన కోసం జాతరలు, ఉత్సవాలు, వారాంత సంతలు, రద్దీగా ఉన్న ప్రాంతాలలో తాను సెలవు రోజుల్లో, ఖాళీ సమయాల్లో మారక ద్రవ్యాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త జన చైతన్యం కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు 5 వందల కు పైగా అవగహన ప్రదర్శనలు ఇచ్చినట్లు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన ప్రజలకు కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అద్దంకి రవికుమార్, శాలిగౌరారం రైతులు, హమాలీలు ప్రజలు పాల్గొన్నారు.

## నేడే పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

**ప్రజా దీవెన, కోదాడ:** పట్టణంలోని చిల్డ్రన్స్ డయాబెటిక్ క్లినిక్ లో నేడు పిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యులు నందకిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు పిల్లలకు అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా వైద్యం అందిస్తామని ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ తమ పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలని తెలిపారు.

## తుంగతుర్తిలో అట్టహాసంగా ముగిసిన జోనల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్

### పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : డిసిఓ శోభారాణి



**ప్రజా దీవెన తుంగతుర్తి :** నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని గురుకుల పాఠశాల , డి సి ఓ శోభారాణి అన్నారు. గత మూడు రోజుల నుండి తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న 11వ జోనల్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ శనివారం విద్యార్థులు కేరింతల మధ్య క్రీడలు అట్టహాసంగా ముగిసాయి ,ఈ క్రీడలకు సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జనగాం జిల్లాలకు చెందిన 09 గురుకుల పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు ఈ క్రీడా పోటీల్లో జనగాం జిల్లా పాలకుర్తి గురుకుల పాఠశాల ఛాంపియన్ గా నిలిచింది. ఓరల్ ఛాంపియన్ గా అండర్ 14 విభాగంలో పాలకుర్తి 30 పాయింట్లతో, అండర్ 17 విభాగంలో జఫర్గఢ్ పాఠశాల 30 పాయింట్లతో, అండర్ 19 విభాగంలో అడ్డగూడూరు పాఠశాల 35 పాయింట్లతో, విజేతగా నిలిచారు, ఓరల్ ఛాంపియన్గా అండర్ 14 విభాగంలో వలిగొండ గురుకుల పాఠశాల 25 పాయింట్లు, అండర్ 17 విభాగంలో ఆలేరు పాఠశాల 39 పాయింట్లు, అండర్ 19 విభాగంలో వలిగొండ గురుకుల పాఠశాల, 34 పాయింట్లతో విజేతగా నిలిచారు, అథ్లెటిక్ విభాగంలో అండర్ 19 విభాగంలో వలిగొండ గురుకుల పాఠశాల 59 పాయింట్లు తో విజేతగా నిలిచారు, వ్యక్తిగత చాంపియన్షిప్ విభాగంలో కూడా విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపి తమ పాఠశాల కు గుర్తింపు తెచ్చారు, జోనల్ స్థాయి ఛాంపియన్గా పాలకుర్తి, అడ్డ గూడూరు, గురుకుల పాఠశాలలకు ట్రోఫీలు అందజేశారు ముగింపు సందర్భంగా విద్యార్థుల ఆటపాటలతో సందడి నెలకొంది. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, బతుకమ్మ ఆడారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్ కే. సంధ్యారాణి, నకిరేకల్, తిప్పర్తి, కట్టంగూర్, నిడమానూరు , చండూరు ప్రిన్సిపాల్ లు,స్పోర్ట్స్ ఓవరాల్ ఇన్చార్జి జ్యోతిర్మయి, డాక్టర్ విజయ్ కుమార్, హెచ్ ఈ ఓ రవికుమార్,పీడీ లు, పీఈటీ లు,మూడు జిల్లాల గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనం నడిపిన, వారిని ప్రోత్సహించిన చర్యలు తప్పవు: సీఐ



**ప్రజా దీవెన, కోదాడ :** మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే బాధ్యులపై చర్యలు తప్పవని పట్టణ సిఐ శివశంకర్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో వివిధ ప్రధాన కూడలి వద్ద మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తులు వారి తల్లిదండ్రులు అందరికీ పట్టణ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇచ్చినారు అనంతరం ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కలిగించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్, సి-బుక్, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చునని చెప్పారు. కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలను నపడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ పాల్పడిన ఆపోజిట్ డ్రైవింగ్ చేసిన కఠిన చర్యలు తప్పవు అన్నారు. అనంతరం వాహనదారుల తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుధీర్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, పోలీస్ సిబ్బంది, వాహన చోదకులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## భైరవునిబండ నుంచి నక్కలపల్లి కి రోడ్డు పనులు ప్రారంభం



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం భైరవునిబండ నుంచి అద్దెలోనిబాయి, నక్కలపల్లి వరకు రోడ్డు దశాబ్దాల నుంచి రోడ్డు అద్వానంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. రోడ్డు మరమ్మత్తులకు జాతీయ ఉ పాధి హామీ పథకం లో (ఈ జీ ఎస్ ) నిధులు మంజూరయ్యాయి. మరమ్మత్తు పనులను భైరవునిబండ మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి శనివారం ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగిస్తూ గుంతలను పూడుస్తున్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు పడాల శంకర్, దండ శ్రీనివాస్ రెడ్డి, వాడపల్లి రాజు, గోగు రాధ- మధుసూదన్ రెడ్డి ఈదులకంటి శంకర్, పులిగిల్ల నర్సింహా, సంకటి శంకర్, మీ సేవ కృష్ణ, లింగయ్య, ఈదులకంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ రోడ్డుకు మరమ్మత్తు పనులు ప్రారంభం కావడం తో ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మొదటి అర్ధ సంవత్సర ఫలితాలు వెల్లడించిన ఒలెక్ట్రా

**రెండో త్రైమాసికంలో రూ 65 6.62 కోట్ల ఆదాయం**

**గత సంవత్సరం కంటే 25 శాతం వృద్ధి**

**ఈ బిఐటిడిఏ తొమ్మిది శాతం పె రుగుదల**

**ప్రజా దీవెన, హైదరాబాద్:** భార త దేశంలో అగ్రగామి ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓ జి ఎల్ )ఈ ఏడాది సెప్టెంబర్ 30తో ముగిసిన రెండో త్రైమాసిక, అర్ధ వార్షిక ఏకీకృత ఆర్థిక ఫలితాలను శనివారం ప్రక టించింది. కంపెనీ బోర్డు ఆఫ్ డైరె క్టర్స్ శనివారం సమావేశమై ఈ ఫ లితాలను ఆమోదించింది.ఈ ఏ డాది రెండో త్రైమాసికంలో ఒలెక్ట్రా 375 వాహనాలను డెలివరీ చేసి రూ 656.62 కోట్ల ఆదాయం సం పాదించింది. వడ్డీ, పన్నులు, తరుగుదల , రుణ విమోచనకు ముందు రూ 93.01 కోట్ల ఆదాయం ఒలెక్ట్రా నమోదు చేసింది. పన్ను చెల్లింపు నకు ముందు రూ 68. 46 కోట్లు, పన్ను చెల్లింపు తరువాత రూ 49. 43 కోట్ల ఆదాయం ఒలెక్ట్రా నమో దు చేసింది. ఒక త్రైమాసికంలో 3 75 వాహనాలు డెలివరీ చేసి కంపెనీ ఒక మైలు రాయిని సాధిం చింది. అధిక డెలివరీలు, వినియో గదారుల నుంచి పెరుగుతున్న వా హన డిమాండ్ వల్ల ఇది సాధ్య మైంది. ఒలెక్ట్రా ఇప్పటి వరకు 32 54 వాహనాలు డెలివరీ చేయ టంతో పాటు 9818 వాహనాల ఆర్డర్ బుక్ తో భవిష్యత్ అభివృద్ధి కి బలమైన పునాది వేసుకుంది. ఈ ఏడాది తోలి అర్ధ సంవత్సరంలో ఒలెక్ట్రా రూ 1003. 85 కోట్ల ఆదా యం సంపాదించింది. వడ్డీ, పన్ను లు, తరుగుదల , రుణ విమోచనకు ముందు రూ148. 98కోట్ల ఆదా యం ఒలెక్ట్రా నమోదు చేసింది. పన్ను చెల్లింపునకు ముందు రూ 102. 26 కోట్లు, పన్ను చెల్లింపు తరువాత రూ 75. 46 కోట్ల ఆదాయం ఒలెక్ట్రా నమోదు చేసింది. ఈ సందర్భంగా ఒలెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్ బాబు మాట్లాడుతూ "ఒక త్రైమాసికంలో అత్యధికంగా 375 ఎలక్ట్రిక్ వాహనాలు, అందులో 25 ఎలక్ట్రిక్ టిప్పర్లు విజయవంతంగా డెలివరీ చేయడం మాకు గర్వకారణం. ఆపరేషనల్ సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించటం వల్ల ఆదాయంలో, లాభం లో గణనీయమైన వృద్ధి సాధించాము. భారతదేశంలో తొలిసారిగా బ్లేడ్ బ్యాటరీ ప్యాక్ సర్టిఫికేషన్ సాధించినందుకు సంతోషిస్తున్నాము. ఈ బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీతో కొత్త బస్సుల ఉత్పత్తి వచ్చే త్రైమాసికం నుండి ప్రారంభమవుతుంది. దేశ ఎలక్ట్రిక్ వాహన రంగంలో మార్పునకు నాయకత్వం వహిస్తూ మా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించటంలో ముందుంటామని తెలిపారు.

# దుబ్బరూప పార్థివ దేహానికి ఘన నివాళి





**ప్రజా దీవెన నల్లగొండ టౌన్:** నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో శనివారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప పార్థివ దేహం వద్ద క్రైస్తవులు ప్రత్యే క ప్రార్థనలు నిర్వహించారు.ఈ కా ర్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు, పట్ట ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ము ల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చై ర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మహి ళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు రాలు గోపగాని మాధవి,పలువురు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నేతలు పాల్గొని దుబ్బ రూప పార్థివ దేహానికి నివాళులర్పించారు

ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో వారు పాల్గొని మాట్లా డుతూ దుబ్బ రూప మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆమె కుటుం బానికి ఎల్లవేళలా అండగా ఉంటుం దని తెలిపారు. అనంతరం దేవర కొండ రోడ్డులోని స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,దుబ్బ రూప కుటుంబ సభ్యులు, శ్రేయో భిలాషులు పాల్గొన్నారు.

**దుబ్బ రూప కు బిఆర్ఎస్ నివాళులు...**

బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించినమాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ సతీమణి దుబ్బ రూ పపార్థివదేహాన్ని గడియారం సెంట ర్ వద్ద గల సెంటెనరీ చర్చ్ లో న ల్ల గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నకిరేకల్ మాజీ శాస నసభ్యులు చిరుమర్తి లింగయ్య లు సందర్శించి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భం గా కుటుం బ సభ్యులను పరామర్శించి ధైర్య వచనాలు చెప్పి, తమ ప్రగాఢ సా నుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కాం క్షించారు. వారి వెంట మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీ నివాస్, మాజీ కౌన్సిలర్ లు రావుల శ్రీనివాసరెడ్డి,మారగోని గణేష్, మైనం శ్రీనివాస్, జెపి మాజీ కోఆప్షన్ సభ్యులు జాన్ శాస్త్రి, పెరిక కరుణ్ జయరాజ్ ఎస్కే లతీఫ్, వింజమూ రు లక్ష్మణ్ తదితరులు వెంట ఉన్నారు.

## ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కమిటీలో శాలిగౌరారం వాసులు





**శాలిగౌరారం :** ఆశా వర్కర్ల యూనియన్(సి ఐ టీ యూ) నల్లగొండ జిల్లా కమిటీలో శాలిగౌరారం మండలానికి చెందిన ఇద్దరికి అవకాశం లభిచింది.యూనియన్ జిల్లా 5 వ మహాసభలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు గా మండలం లోని ఊట్కూరు గ్రామానికి చెందిన ఆశా వర్కర్ గుండ్ల సైదమ్మ,జిల్లా సహాయ కార్యదర్శిగా బాలిశెట్టిగూడెం గ్రామ ఆశా వర్కర్ బల్లెం నవనీత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యల సాధన కోసం కృషి చేస్తామని,తమను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు.తమను జిల్లా యూనియన్ లో ప్రాతినిధ్యం కలిపించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు..

## యాదగిరీశుడి సేవలో ఏపీ హైకోర్టు జడ్జి సుజాత



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ వి.సుజాత శనివారం దర్శించుకున్నారు. ఫ్యామిలీతో కలిసి గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. మొదట స్వామివారి దర్శనం కోసం యాదగిరిగుట్టకు వచ్చిన ఆమెకు భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి మొక్కను బహూకరించి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోకి వెళ్లిన ఆమెకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ అధికారులు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి ఫొటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట తహశీల్దార్ గణేష్ నాయక్, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొండపైన 'కార్తీక' పూజల కిటకిట

**కార్తీక దీపారాధన, వ్రత పూజలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**శనివారం ఒక్కరోజే వ్రతాలు నిర్వహించుకున్న 1708 మంది దంపతులు**



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శనివారం కార్తీక కోలాహలం నెలకొంది. వరుస సెలవులు రావడంతో.. కార్తీక పూజలు నిర్వహించుకోవడం కోసం రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు యాదగిరిగుట్ట ఆలయానికి భారీగా తరలివచ్చారు. దీంతో కార్తీక పూజలు జరిపించుకునే భక్తులతో కార్తీక దీపాలతో, సత్యనారాయణస్వామి వ్రత మండపాలు కిక్కిరిశాయి. ప్రధానాలయ ప్రాంగణం, శివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్తీక దీపారాధన మండపాల్లో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఇక సత్యదేవుడికి భక్తులు రికార్డుస్థాయిలో వ్రత పూజలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్తీకమాసంలో రోజుకు ఆరు బ్యాచుల్లో వ్రతాలు నిర్వహించాల్సి ఉండగా.. వ్రతాలు జరిపించుకునే భక్తుల రద్దీ కారణంగా శనివారం ఆలయ అధికారులు ఏడు బ్యాచుల్లో వ్రతాల నిర్వహణ చేపట్టారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్విరామంగా వ్రతాలు నిర్వహించారు. మొదటి బ్యాచులో 256, రెండో బ్యాచ్ లో 256, మూడో బ్యాచ్ లో 260, నాలుగో బ్యాచ్ లో 258, ఐదో బ్యాచ్ లో 266, ఆరో బ్యాచ్ లో 260, ఏడో బ్యాచ్ లో 152 వ్రతాలు జరిగాయి. ఏడు బ్యాచుల్లో కలిపి మొత్తం 1708 మంది దంపతులు సత్యదేవుడికి వ్రత పూజలు జరిపించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మరోవైపు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు జరిపించుకున్న పూజలు, కైంకర్యాల ద్వారా శనివారం ఆలయానికి రూ.53,57,147 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

## సీఎం రేవంత్‌కు యాదగిరిగుట్ట అర్చకుల వేదాశీర్వచనం



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా.. శనివారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. శనివారం ఉదయం హైదరాబాద్ లోని రేవంత్ ఇంటికి వెళ్లిన యాదగిరిగుట్ట ఆలయ అర్చకులు.. ఆలయ సంప్రదాయ రీతిలో ఆలయ ఉప ప్రధానార్చకులు మాధవాచార్యుల అర్చకత్వంలో అర్చకులు, వేదపండితుల బృందం చతుర్వేద ఆశీర్వచనం చేసి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం స్వామివారి లడ్డూప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మహేష్, అర్చకులు శ్రీకాంత్, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**వ్రత మండపాలు, సెల్ ఫోన్ కౌంటర్లు, లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్టలో ఆకస్మిక తనిఖీలు**



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట:** పవిత్ర కార్తీకమాసం నేపథ్యంలో.. యాదగిరిగుట్ట ఆలయానికి ఎంతమంది భక్తులు తరలివచ్చినా.. ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులకు ఆలయ ఈవో వెంకటరావు ఆదేశించారు. ఏర్పాట్లలేమితో భక్తులు అవస్థలు పడినట్లు తన దృష్టికి వస్తే గనుక కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయ ఈవో వెంకటరావు ఆలయ పరిసరాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. శానిటేషన్ పనులను స్వయంగా పరిశీలించారు. భక్తులు సెల్ ఫోన్లు భద్రపరిచే కౌంటర్లను చెక్ చేశారు. స్వామివారి నిజాభిషేకంలో పాల్గొన్న భక్తులతో స్వయంగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఎదురయ్యాయా.? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండకింద ఉన్న సత్యనారాయణస్వామి వ్రత మండపాలను పరిశీలించి, భక్తులకు ఇచ్చే పూజాసామాగ్రిలో నూనె, నెయ్యి, పంచామృతం నాణ్యతను చెక్ చేశారు. అనంతరం లక్ష్మీపుష్కరిణిని సందర్శించిన ఆయన.. గుండంలోని నీటిని టీడీఎస్ మీటర్ తో నీటి నాణ్యతను స్వయంగా చెక్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరుస సెలవుల కారణంగా భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో. భక్తులకు ఎలాంటి ఆటంకాలు, ఇక్కట్లు కలుగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఆలయ పరిసరాల్లో అదనంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గుండంలోని నీటిని ఎప్పటికప్పుడు ఫిల్టర్ చేయాలని సూచించారు. అలాగే కల్యాణకట్టలో నాయి బ్రాహ్మణులు భక్తుల నుండి డబ్బులు వసూలు చేస్తే విధుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు జూషెట్టి కృష్ణ గౌడ్, గజవెల్లి రఘు, నవీన్, సూపరింటెండెంట్ సురేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

